



ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్పార్ట ఎడిషన్
EVENING 6 PM

సంపుటి (Volume): 1 + సంచిక (Issue): 292 + Published From: నంద్యాల (Nandyal) + పేజీలు 3 +https:www.prajarepublic.com + వెల - 1/-    శనివారం 24 మే 2025

RNI No: APTEL/2023/87888    Andhrapradesh, Telangana, Kurnool, Vijayawada, Vishakapatnam, Tirupati, Ananthapuram, Rajamahedravaram, Guntur, Nellore, Srikakulam, Thadepallegudem, Kadapa, Ongole


# దేశంలో కొత్త కొవిడ్ వేరియంట్లు.. వెల్లడించిన ఇన్సాకాగ్

కరోనా కేసులు మెల్లమెల్లగా పెరుగుతున్న నేపథ్యంలో ఢిల్లీ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు ఆస్పత్రులను సిద్ధం చేస్తున్నాయి.

**మే 24, (రిపబ్లిక్ న్యూస్):** కరోనా వైరస్ గురించి పూర్తిగా మర్చిపోతున్న తరుణంలో మరోసారి పంజా విసురుతోంది. తాజాగా దేశంలోని పలు రాష్ట్రాలు ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో వైరస్ కేసులు వెలుగు చూస్తున్నాయి. కొవిడ్ కొత్త వేరియంట్లు ఎన్బీ.1.8.1, ఎల్ఎఫ్.7లను భారత్లో గుర్తించినట్లు ఇండియన్ సార్స్-కోవ్-2 జీనోమిక్స్ కన్సార్టియం శనివారం వెల్లడించింది. ఎన్బీ.1.8.1 రకం కేసు ఏప్రిల్లో వెలుగుచూడగా.. ఎల్ఎఫ్.7 కు సంబంధించి నాలుగు కేసులు మేలో గుర్తించినట్లు తెలిపింది. అవి తమిళనాడు, గుజరాత్లో నమోదయ్యాయి.



ఢిల్లీ, మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక సహా పలు రాష్ట్రాల్లో కొత్తగా కేసులు వెలుగు చూస్తున్నాయి. మూడేళ్లలో తొలిసారి ఢిల్లీలో 23 మందికి వైరస్ సోకిందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. దాంతో అన్ని ప్రభుత్వాలు ఆసుపత్రులను అప్రమత్తం చేశాయి. కేసులు నమోదవుతున్నప్పటికీ.. తీవ్రత తక్కువేనని ఇటీవల కేంద్ర ఆరోగ్యశాఖ పేర్కొంది. అయినా అప్రమత్తంగా ఉంటూ పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని తెలిపింది. ఇటీవల కాలంలో ఆసియా దేశాలు మరీ ముఖ్యంగా హాంకాంగ్, సింగపూర్, థాయ్లాండ్తో పాటు చైనాలోనూ కొవిడ్-19 వ్యాప్తి విపరీతంగా ఉంది. వారానికి వేల సంఖ్యలో కేసులు వెలుగు చూస్తున్నాయి. వైరస్ వ్యాప్తికి జేఎన్.1 వేరియంట్, దాని ఉ పరకాలే కారణంగా అధికారులు చెబుతున్నారు. జేఎన్.1 ఉపరకాలైన ఎల్ఎఫ్.7, ఎన్బీ.1.8 వేరియంట్ల వ్యాప్తి అధికంగా ఉందని ఇటీవల సింగపూర్ ఆరోగ్యశాఖ తెలిపింది. జ్వరం, ముక్కు కారడం, గొంతునొప్పి, తలనొప్పి, నీరసం వంటి స్వల్ప లక్షణాలు కనిపిస్తున్నాయని, బాధితులు నాలుగు రోజుల్లో కోలుకుంటున్నారని వైద్య నిపుణులు వెల్లడించారు. ఢిల్లీలో కేసులతో అక్కడి భాజపా ప్రభుత్వం అప్రమత్తమైంది. ఆసుపత్రుల్లో పడకలు, ఆక్సిజన్ సిలిండర్లు, టెస్టింగ్ కిట్స్, వ్యాక్సిన్ల లభ్యత సరిచూసుకోవాలని సూచించింది. వివిధ రకాల శ్వాసకోశ వైరస్ కేసుల వివరాలను పొందుపర్చాలని ఆదేశించింది. వైరస్ వేరియంట్లలో కలిగే మార్పులు ప్రస్తుత వ్యాప్తికి సంబంధం ఉందని, దీంతోపాటు ఇమ్యూనిటీ తగ్గడం కూడా మరో కారణంగా పేర్కొంది. అయితే, ప్రస్తుతం ఆసియా దేశాల్లో కొవిడ్ వ్యాప్తికి కారణంగా భావిస్తున్న జేఎన్.1 రకం 'వేరియంట్ ఆఫ్ ఇంట్రెస్ట్' మాత్రమేనని, ఆందోళన కలిగించే రకం కాదని ప్రపంచ ఆరోగ్యసంస్థ ఇదివరకే స్పష్టం చేసింది.

# 11వ యోగా దినోత్సవం విశాఖలో జరగనుండటం అదృష్టం:మంత్రి అనిత

భారతీయ వ్యవస్థలో సంప్రదాయంగా వస్తున్న వ్యవస్థ యోగా అని ఏపీ హెూంమంత్రి అనిత అన్నారు.

**విశాఖపట్నం, మే 24, (రిపబ్లిక్ న్యూస్):** భారత్లో సంప్రదాయంగా వస్తున్న వ్యవస్థ యోగా అని ఏపీ హెూంమంత్రి అనిత అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సన్నాహకంలో భాగంగా విశాఖలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాంధ్రలో మంత్రులు డీబీవీ స్వామి, అనిత పాల్గొన్నారు. విశాఖ బీచ్ రోడ్డులో యోగాసనాలు వేశారు. అనంతరం మంత్రి అనిత మీడియాతో మాట్లాడారు.






"11వ యోగా దినోత్సవం విశాఖలో నిర్వహించనుండటం అదృష్టం. రోజూ గంట ఆసనాలు వేస్తే రోజంతా ఉత్సాహంగా ఉంటాం. వచ్చే నెల 21న విశాఖలో జరిగే యోగా దినోత్సవానికి ప్రధాని మోదీ హాజరవుతారు"అని మంత్రి అనిత తెలిపారు. ఆరోగ్యమే మనకు గొప్ప ఆస్తి అని మంత్రి డీబీవీ స్వామి అన్నారు. అందరిలో ఆరోగ్య భద్రత పెరిగిందని, ప్రస్తుతం పాత తరం ఆహారపు అలవాట్ల వైపు అడుగులు వేస్తున్నామని చెప్పారు. విశాఖలో జరిగే యోగా దినోత్సవంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# 2.4 ట్రిలియన్ డాలర్ల ప్రగతి లక్ష్యంతో ప్రణాళికలు..

# నీతి ఆయోగ్ భేటీలో చంద్రబాబు

నీతి ఆయోగ్ సమావేశంలో ఏపీ సీఎం చంద్రబాబు.. వికసిత్ భారత్-2047, స్వర్ణాంధ్రపై నివేదిక ఇచ్చారు.

**ఢిల్లీ, మే 24, (రిపబ్లిక్ న్యూస్):** నీతి ఆయోగ్ సమావేశంలో ఏపీ సీఎం చంద్రబాబు.. వికసిత్ భారత్-2047, స్వర్ణాంధ్రపై నివేదిక ఇచ్చారు. పహల్గాం ఉగ్ర దాడిని ఖండిస్తూ.. ఆపరేషన్ సిందూర్ను ప్రశంసిస్తూ చంద్రబాబు తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఎన్డీఏ ప్రభుత్వంలో ఇప్పటి వరకు సాధించిన ప్రగతిని వివరించారు. దేశ, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే అంశాలను తన ప్రజంటేషన్లో ప్రస్తావించారు. చంద్రబాబు ప్రజంటేషన్లోని వివిధ అంశాలు వికసిత్ భారత్కు ఉపయోగపడేలా ఉన్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు.



ఇతర రాష్ట్రాలు కూడా ఏపీ ప్రతిపాదనలను పరిశీలించాలని సూచించారు. చంద్రబాబు ప్రజంటేషన్కు సమావేశంలో పెద్ద ఎత్తున ప్రశంసలు దక్కాయి. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తన ప్రజంటేషన్లో చంద్రబాబు వివరించారు. 2.4 ట్రిలియన్ డాలర్ల ప్రగతి లక్ష్యంతో ఏపీ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నట్టు వెల్లడించారు. వికసిత్ భారత్ కల సాకారంతో స్వర్ణాంధ్రను సాధించేలా అడుగులు వేస్తున్నట్టు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న వనరులను తాము ఏ విధంగా సద్వినియోగం చేసుకుంటున్నామనే విషయాన్ని తన ప్రజంటేషన్లో వివరించారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా విశాఖను తీర్చిదిద్దనున్నట్లు సీఎం వెల్లడించారు. విశాఖకు గ్లోబల్ హంగులు అద్దేలా నాలుగు జోన్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు వివరించారు. విశాఖ మొదలు అమరావతి, తిరుపతి, కర్నూలుకు విస్తరించేలా కేంద్రం సహకరించాలని కోరారు. డిజిటల్ గవర్నెన్స్ భాగంగా గూగుల్ వంటి టెక్నాలజీలను వినియోగిస్తున్నట్టు చంద్రబాబు చెప్పారు. ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ బెనిఫిట్ డిజిటల్ పాస్బుక్ విధానాన్ని ప్రవేశపెట్టబోతున్నట్టు స్పష్టం చేశారు.

# అంతర్గత విషయాలు.. అంతర్గతంగా మాట్లాడితేనే మంచిది:కేటీఆర్

మాజీ ముఖ్యమంత్రి, భారాస అధ్యక్షుడు కేసీఆర్కు కవిత లేఖ రాయడంపై ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందించారు.

**హైదరాబాద్, మే 24, (రిపబ్లిక్ న్యూస్):** మాజీ ముఖ్యమంత్రి, భారాస అధ్యక్షుడు కేసీఆర్కు కవిత లేఖ రాయడంపై ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందించారు. పార్టీ అధినేతకు లేఖ రాయడం తప్పేమీ కాదన్నారు. తమ పార్టీలో ప్రజాస్వామ్యం ఉందని, పార్టీ అధినేతకు సూచనలు చేయాలంటే లేఖలు రాయొచ్చని తెలిపారు. "అంతర్గత విషయాలు.. అంతర్గతంగా మాట్లాడితేనే మంచిది.




అన్ని పార్టీల్లో కోవర్టులు ఉంటారు. సమయం వచ్చినప్పుడు కోవర్టులు వారంతట వారే బయటపడతారు" అని అన్నారు. తెలంగాణ భవన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి పై ధ్వజమెత్తారు. అధిష్ఠానానికి డబ్బులు ఇస్తూ సీఎం రేవంత్రెడ్డి పదవిని కాపాడుకుంటున్నారని కేటీఆర్ ఆరోపించారు. రేవంత్రెడ్డి మాటల సీఎం కాదని, మూటల సీఎం అని విమర్శించారు. "రేవంత్ రెడ్డికి ఢిల్లీలో ఇద్దరు బాస్ లున్నారు. ఒకరు రాహుల్ గాంధీ, మరొకరు మోదీ. ఈడీ ఛార్జిషీట్లో సీఎం రేవంత్ రెడ్డి పేరు ఉంది. దీనిపై రేవంత్, రాహుల్గాంధీ ఎందుకు స్పందించట్లేదు? ఈడీ ఛార్జిషీట్లో పేరున్న రేవంత్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలి. గతంలో ఆరోపణలు వచ్చిన సీఎంలు, కేంద్రమంత్రులు పదవుల నుంచి తప్పుకొన్నారు. గత మేలో తెలంగాణలో ఆర్ఆర్ఆర్ ట్యాక్స్ నడుస్తోందని ప్రధాని మోదీ అన్నారు. మరి దానిపై విచారణ ఎందుకు చేయట్లేదు? సీఎం రేవంత్ రెడ్డిని కాపాడుతున్నది కేంద్ర ప్రభుత్వమే. సంక్షేమ పథకాలు అమలు చేయకుండా చేసిన అప్పులు ఎక్కడికి వెళ్తున్నాయి? అని ప్రశ్నించారు.

# విండోషేడ్స్ మూసి ఉంచాలి

## :వాణిజ్య విమానాలకు డీజీసీఏ కీలక సూచన

రక్షణశాఖ వైమానిక స్థావరాల్లో టేకాఫ్, ల్యాండింగ్ సమయంలో విమానాల కిటికీల తెరలను మూసివేయాలని డీసీసీఏ ఆదేశాలు ఇచ్చింది.

**మే 24, (రిపబ్లిక్ న్యూస్):** వాణిజ్య విమానాలకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ కీలక సూచన చేసింది. రక్షణశాఖ వైమానిక స్థావరాల్లో విమానాలు టేకాఫ్, ల్యాండింగ్ చేసే సమయంలో విండో షేడ్స్ (కిటికీలను కవర్ చేసే వస్త్రం లేక ఇతర మెటీరియల్)ను మూసివేయాలని ఆదేశించింది. మరీ ముఖ్యంగా పాక్ సరిహద్దు ఉన్న పశ్చిమ భారత స్థావరాల వద్ద ఈ సూచన తప్పక పాటించాలని పేర్కొంది. విమానం టేకాఫ్ అయిన తర్వాత 10వేల అడుగుల ఎత్తుకు వెళ్లేవరకు, ల్యాండింగ్ సమయంలో ఈ ఎత్తుకు దిగిన తర్వాత ఆ నిబంధన వర్తిస్తుంది.



ఎమర్జెన్సీ కిటికీల దగ్గర మాత్రం ఇందుకు మినహాయింపు ఉందని తెలిసింది. పాకిస్థాన్తో ఇటీవల ఘర్షణలు తీవ్రస్థాయికి చేరిన సంగతి తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడికి భారత బలగాలు ఆపరేషన్ సిందూర్ తో గట్టి బదులిచ్చాయి. అది జీర్ణించుకోలేని పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలకు పాల్పడింది. వాటిని భారత్ తిప్పికొట్టింది. తర్వాత రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంతో ఘర్షణ వాతావరణం సద్దుమణిగింది. కానీ దౌత్యపరమైన ఉద్రిక్తతలు మాత్రం కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే డీజీసీఏ సూచనలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. అలాగే.. సైనిక స్థావరాల వద్ద ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీపై ఉన్న నిషేధం గురించి ప్రయాణికులను అప్రమత్తం చేయాలని సూచించింది. వాటిని ఉల్లంఘిస్తే ఎదుర్కోవాల్సిన చర్యల గురించి వెల్లడించాలని విమానయాన సంస్థల నిర్వాహకులకు స్పష్టంచేసింది. ఆపరేషనల్ సేఫ్టీతో పాటు ప్రయాణికులు తమకు తెలియకుండానే రక్షణపరమైన సమాచారాన్ని షేర్ చేయకుండా నిరోధించేందుకే ఈ చర్యలని తన ప్రకటనలో పేర్కొంది. లేహ్, శ్రీనగర్, జమ్ము, పఠాన్కోట్, ఆదంపూర్, చండీగఢ్, బఠిండా, జైసల్మేర్, నాల్, జోధ్పూర్, హిండన్, ఆగ్రా, కాన్పూర్, బరేలీ, మహారాజ్పూర్, గోరఖ్పూర్, భుజ్, లోహెగావ్, డాబోలిమ్ (గోవా), వైజాగ్లోని విమానాశ్రయాలు ఈ ఆదేశాలను కచ్చితంగా పాటించాల్సి ఉంది.ఇదిలాఉంటే.. పాకిస్థాన్కు చెందిన విమానాలు భారత గగనతలాన్ని వినియోగించకుండా కేంద్ర ప్రభుత్వం మరోసారి నిషేధాన్ని పొడిగించింది. గతంలో విధించిన గడువు శుక్రవారంతో ముగిసింది. ఈ నేపథ్యంలో నిషేధాన్ని జూన్ 23 వరకు పొడిగిస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. మరోవైపు.. భారత విమానాలకు గగనతల మూసివేతను పాకిస్థాన్ మరో నెల పాటు పొడిగించింది. జూన్ 24 తెల్లవారుజామున 4.59 గంటల వరకు తమ గగనతలంలో భారత విమానాలను నిషేధిస్తున్నట్లు పాకిస్థాన్ విమానాశ్రయ అధికారులు (పీఏఏ) వాయు సిబ్బందికి నోటీసులు జారీ చేశారు. ఇదిలా ఉంటే.. అంతర్జాతీయ సివిల్ ఏవియేషన్ ఆర్గనైజేషన్ నిబంధనల ప్రకారం నెల కంటే ఎక్కువ రోజులు గగనతలం వినియోగించకుండా అడ్డుకోవడం కుదరదు. అయితే.. ఇరుదేశాలూ నిషేధం గడువును పొడిగించాయి.

# కడప జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం.. నలుగురి మృతి

కడప జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. లారీ, కారు ఢీకొన్న ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందారు.




**కడప, మే 24, (రిపబ్లిక్ న్యూస్):** కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండలం గువ్వలచెరువు ఘాట్ రోడ్లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. లారీ, కారు ఢీకొన్న ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. రాయచోటి నుంచి కడపకు కారులో వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. గువ్వలచెరువు ఘాట్ రోడ్డు వద్దకు కారు రాగానే వెనుక వైపు నుంచి లారీ అతివేగంగా ఢీకొంది. ఆ వేగానికి లారీ కారుపై పడడంతో కారులో ఉన్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. కారుపై పడ్డ లారీని తీసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇంకా వాహనంలో ఎవరైనా ఉన్నారా అనేది తెలియాల్సి ఉంది. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

## చరిత్రలో నేటి ప్రత్యేకత


- **1543 :** మధ్యయుగానికి చెందిన ప్రముఖ ఖగోళ శాస్త్రవేత్త నికోలాస్ కోపర్నికస్ మరణం (జ.1473).
- **1819 :** బ్రిటన్ రాణి విక్టోరియా జననం (మ. 1901).
- **1844 :** మొట్టమొదటి టెలిగ్రాఫు సందేశాన్ని సామ్యూల్ ఎఫ్. బి. మోర్స్ అను శాస్త్రవేత్త వాషింగ్టన్ డీ.సీ. నుండి బాల్టిమోర్ కు ప్రసారము చేశాడు.
- **1875 :** సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్, మహమ్మద్ ఆంగ్లో ఓరియంటల్ స్కూల్ స్థాపించాడు. ఇదే 1920లో అలీఘర్ ముస్లిం యూనివర్శిటీగా అవతరించింది.
- **2013 :** భారతీయ రచయిత, సాహితీ వేత్త రాయసం వేంకట త్రిపురాంతకేశ్వర రావు మరణం (జ.1928). (చిత్రంలో)


నికోలాస్ కోపర్నికస్


విక్టోరియా


సామ్యూల్ ఎఫ్. బి. మోర్స్


సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్


వేంకట త్రిపురాంతకేశ్వర రావు

రిపబ్లిక్ స్పోర్ట్స్

## ఈ ఓటమి మంచిదే!: జితేశ్ శర్మ

సన్రైజర్స్ హైదరాబాద్ శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ ఓటమి పాలైంది. దీని గురించి ఆ జట్టు తాత్కాలిక కెప్టెన్ జితేశ్ శర్మ తన అభిప్రాయం వ్యక్తం చేశాడు.



వీటిని రష్యాకు చెందిన ఎన్పీవో అల్మాజ్ సంస్థ అభివృద్ధి చేసింది. మొత్తం ఐదు ఎస్-400 క్షిపణి వ్యవస్థలను కొనుగోలు చేసేందుకు 2018 లో భారత్- రష్యా మధ్య ఒప్పందం కుదిరింది. ఈ డీల్ విలువ దాదాపు రూ.35వేల కోట్లు. ఇప్పటివరకు మూడు వ్యవస్థలు భారత్కు చేరగా.. మిగతా వాటిని 2026 ఆగస్టు నాటికి అందించే అవకాశాలున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి. అయితే, అంతకంటే ముందుగానే వీటిని డెలివరీ చేసేలా డోభాల్ మాస్కోతో చర్చించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఈ రక్షణ వ్యవస్థలను భారత వైమానిక దళం వినియోగిస్తోంది. పాకిస్థాన్ నుంచి ఎదురయ్యే ముప్పు కోసం పంజాబ్లో, రాజస్థాన్లలో ఒక్కొక్కటి చొప్పున ఎస్-400 వ్యవస్థలను మోహరించినట్లు తెలుస్తోంది. చైనా నుంచి రక్షణ కోసం అరుణాచల్ ప్రదేశ్ లేదా అస్సాంలో ఒక వ్యవస్థను రంగంలోకి దించి ఉంటారని అంచనా. ఇటీవల 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ఈ ఎస్-400 వ్యవస్థలను ధ్వంసం చేశామంటూ పాక్ అసత్య ప్రచారం చేయగా.. ప్రధాని మోదీ ఫొటోతో దాయాదికి గట్టి కౌంటర్ ఇచ్చిన సంగతి తెలిసిందే. మన రక్షణ వ్యవస్థ సురక్షితంగా ఉందని ఆర్మీ కూడా స్పష్టం చేసింది. 'మేం సన్రైజర్స్ హైదరాబాద్కు 20 నుంచి 30 పరుగులు అధికంగా ఇచ్చాం. వాళ్లు పవర్ప్లేలో చక్కగా బ్యాటింగ్ చేశారు. వారి అటాకింగ్ బ్యాటింగ్కు నా దగ్గర సమాధానం లేదు. మొదటి ఆరు ఓవర్లలో మా బౌలర్లు తేలిపోయారు. అయినా.. మిడిల్, డెత్ ఓవర్లలో చక్కగా బంతులు సంధించారు' అని జితేశ్ శర్మ ఆర్సీబీ బౌలర్ల ఆటతీరు గురించి విశ్లేషించాడు. అలాగే టిమ్ డేవిడ్ గాయం విషయాన్ని కూడా ప్రస్తావించాడు. -అతడి గాయంపై నాకు ఏవిధమైన సమాచారం లేదు. నేను ఔట్ అయిన తర్వాత కాస్త బాధలో ఉండిపోయాను' అని ముగించాడు. సన్రైజర్స్ హైదరాబాద్తో జరిగిన మ్యాచ్లో ఆర్సీబీ ఓటమి పాలైంది. ఇది పాయింట్ల పట్టికలో ఆ జట్టు రెండో స్థానం చేజిక్కించుకునే అవకాశాలపై ప్రభావం చూపింది. ప్రస్తుతం ఆ టీమ్ పంజాబ్కింగ్స్, గుజరాత్ టైటాన్స్ మధ్య జరిగే మ్యాచ్ ఫలితాలపై ఆధారపడాల్సి ఉంది.

## ఆ సినిమా ప్రీమియర్..
### ఇంట్లో వాళ్లను కలవకూడదనుకున్నా..: జాన్వీకపూర్

కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు సంబంధించిన విషయాలను పంచుకున్నారు జాన్వీకపూర్.



కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఇటీవల సందడి చేశారు నటి జాన్వీకపూర్. తొలిసారి ఆమె ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఆమె నటించిన 'హోమ్ బౌండ్' సినిమా ప్రీమియర్ ఇక్కడ ప్రదర్శించిన విషయం తెలిసిందే. తాజాగా ముంబయికి చేరుకున్న ఆమె కేన్స్ విశేషాలను మీడియాతో పంచుకున్నారు. ఆ సినిమా ప్రీమియర్ను తాను జీవితాంతం గుర్తు పెట్టుకుంటానని అన్నారు. ప్రీమియర్ తర్వాత తన కుటుంబసభ్యులను కలవాలనుకోలేదని ఆమె చెప్పారు. అందుకు బలమైన కారణం ఉందన్నారు. "హోమ్బౌండ్ నా కెంతో ప్రత్యేకమైన చిత్రం. 'కేన్స్'లో దానిని ప్రదర్శించగా విశేష ఆదరణ లభించింది. ప్రీమియర్ పూర్తయ్యే సమయానికి హాల్లో ఉన్న వారందరూ భావోద్వేగానికి గురయ్యారు. దూరం నుంచి మా నాన్నను చూశా. సినిమా చూసి ఆయన ఎమోషనల్ అయ్యారని అర్థమైంది. ఎంతో బాధగా కనిపించారు. నాకు తెలిసి ఈ మధ్యకాలంలో ఆయన్ని నేనెప్పుడూ ఆవిధంగా చూడలేదు. నా సోదరి ఖుషి పరిస్థితి కూడా అలాగే ఉంది. ఆ సమయంలో నేను వారి వద్దకు వెళ్తే.. తప్పకుండా నన్ను పట్టుకుని ఏడ్చేస్తారనిపించింది. వాళ్లను ఓదార్చలేననిపించింది. అందుకే వాళ్ల వద్దకు అప్పుడు వెళ్లడం కరెక్ట్ కాదనిపించింది" అని జాన్వీకపూర్ చెప్పారు. "కేవలం నా కుటుంబం మాత్రమే కాదు.. హాల్లో ఉన్న వారందరూ సినిమా క్లైమాక్స్కు వచ్చేసరికి కన్నీటి పర్యంతమయ్యారు. కేన్స్ ప్రీమియర్ కంటే ముందు ఓసారి నేను ఈ సినిమా చూశా. కానీ, ఇంత పెద్ద హాల్లో అంతమందితో కలిసి సినిమా చూస్తుంటే నాక్కూడా కన్నీళ్లు వచ్చేశాయి. నేను ఏడుస్తుంటే మా టీమ్ సభ్యులందరూ.. "ఎందుకు ఇంతలా ఏడుస్తున్నావు?" అని అడిగారు. ఆ తర్వాత రోజు నేను ఏమాత్రం ఏడవకూడదని నిర్ణయించుకున్నా" అని వెల్లడించారీ బ్యూటీ. జాన్వీ కపూర్, ఇషాన్ ఖట్టర్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'హోమ్ బౌండ్'. నీరజ్ ఘయ్వాన్ దర్శకత్వంలో ఇది రూపుదిద్దుకుంది. సామాజిక – రాజకీయ నేపథ్యంలో ఈ సినిమా సిద్ధమైంది. ఈ చిత్రాన్ని కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్లో ప్రదర్శించగా.. 9 నిమిషాల పాటు స్టాండింగ్ ఒవేషన్ దక్కించుకుంది.

## ఓటీటీలోకి 'హిట్ 3'.. అధికారికంగా ప్రకటించిన సంస్థ

నాని హీరోగా తెరకెక్కిన చిత్రం 'హిట్: ది థర్డ్ కేస్'. ఇప్పుడీ సినిమా ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది.



నాని హీరోగా శైలేశ్ కొలను దర్శకత్వంలో వచ్చిన యాక్షన్ థ్రిల్లర్ 'హిట్ 3'. మే 1న ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా అభిమానులను మెప్పించింది. ఇప్పుడి చిత్రం ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. నెట్‌ఫ్లిక్స్ వేదికగా మే 29 నుంచి స్ట్రీమింగ్ కానుంది. హిట్ ఫ్రాంఛైజీలో భాగంగా వచ్చిన ఈ సినిమాలో నాని సరసన శ్రీనిధి శెట్టి నటించగా.. రావు రమేశ్, సూర్య శ్రీనివాస్, అదిల్ పాలా కీలకపాత్రలు పోషించారు.

**కథేంటంటే..** అర్జున్ సర్కార్ (నాని) ఐపీఎస్ అధికారి. జమ్మూకశ్మీర్లోని హోమిసైడ్ ఇన్వెస్టిగేటివ్ టీమ్ (హిట్)లో విధులు నిర్వర్తిస్తున్న క్రమంలో క్రూరమైన ఓ హత్య కేసు వెలుగులోకి వస్తుంది. అది ఎవరు చేశారో పరిశోధిస్తుండగా అచ్చం అదేతరహాలో దేశవ్యాప్తంగా 13 హత్యలు జరిగిన సంగతి వెలుగులోకి వస్తుంది. దీని వెనక ఓ పెద్ద నెట్వర్క్ ఉందని అర్జున్ తెలుసుకుంటాడు. దాన్ని ఛేదించేందుకు బిహార్, గుజరాత్ తదితర ప్రాంతాలకు వెళ్తాడు. ఆ కేస్ కొలిక్కి వచ్చేలోపు అర్జున్ విశాఖకి బదిలీ అవుతాడు. అక్కడికి వచ్చాక కూడా ఈ కేస్ని ఛేదించేందుకు ఏం చేశాడు? వరుసగా జరుగుతున్న ఈ హత్యల వెనక దాగిన చీకటి కోణాలేమిటి? వాటిని చేయిస్తున్నది ఎవరు? ఆయనకీ, మృదుల (శ్రీనిధి)కీ మధ్య ఉన్న సంబంధం ఏమిటి? తదితర విషయాల్ని తెరపై చూసి తెలుసుకోవాల్సిందే.

రిపబ్లిక్ సినిమా CINEMA

## 'కృష్ణ' విలన్ కన్నుమూత

'కృష్ణ' సినిమాతో తెలుగులోకి అడుగు పెట్టిన బాలీవుడ్ నటుడు ముకుల్ దేవ్ మృతి చెందారు.



బాలీవుడ్ నటుడు ముకుల్ దేవ్ (54) కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఇబ్బందిపడుతున్న ఆయన ముంబయిలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందారు. కుటుంబసభ్యులు, సన్నిహితులు ఈ విషయాన్ని తెలియజేశారు. 'సింహాద్రి', 'సీతయ్య', 'అతడు' వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను అలరించిన నటుడు రాహుల్ దేవ్ సోదరుడే ముకుల్ సీరియల్ నటుడిగా కెరీర్ను మొదలు పెట్టిన ముకుల్ పలు హిందీ సినిమాల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్నారు. 'దస్తక్'తో నటుడిగా వెండితెరకు పరిచమైన ఆయన బాలీవుడ్లోనే కాకుండా తెలుగు, పంజాబీ, కన్నడ చిత్రాల్లోనూ నటించారు. రవితేజ హీరోగా నటించిన 'కృష్ణ'తో విలన్గా తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యారు. ఆ సినిమా తర్వాత 'కేడి', 'అదుర్స్', 'సిద్ధం', 'మనీ మనీ మోర్ మనీ', 'నిప్పు', 'భాయ్' చిత్రాల్లో నటించారు. 2022లో విడుదలైన 'అంత్ ది ఎండ్' తర్వాత ఆయన సినిమాల్లో కనిపించలేదు.

ప్రజా దినపత్రిక రిపబ్లిక్
9948814188, 9985876888
ప్రకటన
ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో స్టాఫ్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను. ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501
డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001
బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

## ఇంటి చిట్కాలు

## ఇంటి బాల్కనీలోనే మిరపచెట్లని పెంచండి, ఏం వేస్తే మిరపకాయలు ఎక్కువగా కాస్తాయంటే

పచ్చిమిర్చి.. ప్రతి కూరలో వేస్తుంటాం. వీటిని బయటి నుంచి వండుతుంటారు. అలా కాకుండా ఇంట్లోనే వీటిని ఈజీగా పెంచుకోవచ్చు.

చెట్లని పెంచాలంటే నేలపైనే పెంచాల్సిన అవసరం లేదు. ఇంట్లో కొన్ని పూల తొట్టిలు ఉన్నా సరే వాటిలో చక్కగా పెంచుకోవచ్చు. దీనికి కొన్ని టిప్స్ ఫాలో అయితే చాలు. దీంతో ఇంట్లోనే చక్కగా కెమికల్స్ వేయని చెట్లని పెంచుకోవచ్చు. అయితే, విత్తనాలు వేశాం.. చెట్లని పెంచామంటే కుదరదు. దీనికోసం కొన్ని చిట్కాలు ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి.

### సరైన విత్తనాలు ఎన్నుకోవడం



మిర్చి అనగానే అన్నీ ఒకేలా ఉండవు. ఒక్కో రకం ఒక్కో చోట పెరుగుతాయి. కాబట్టి, ఇంట్లోనే చిన్న స్థలంలో పెరిగేందుకు అనువైన వాటిని ఎంచుకోండి. కాయెన్నె, జలపినో, బర్డ్ ఐ అనే రకాలు ఇంట్లోనే బాల్కనీ గార్డెన్‌లో పెరిగే రకాలు. ఇలాంటి రకాలని మనం ఇంట్లోనే చిన్న స్థలంలోనే పెంచుకోవచ్చు. కాబట్టి మీరు విత్తనాలను ఎంచుకునేటప్పుడు ఈ రకాల్నే తీసుకొచ్చి ఇంట్లోనే పెంచండి.





### కంటెయినర్స్



చెట్ల రకాలను బట్టి వాటి వేర్లని బట్టి వేటికి ఎంత స్పేస్ కావాలో వాటినే తీసుకొచ్చి పెంచండి. సాధారణంగా ఓ తొట్టి వచ్చేసి 12 నుంచి 16 ఇంచుల లోతు, వెడల్పు అవసరం ఉంటుంది. అదే విధంగా, తేమ వెళ్లిపోయేందుకు వీలు కూడా ఉండాలి. అందుకోసం మీరు తొట్టిలకి అవసరమైనన్నీ రంధ్రాలను చేయండి. ప్లాస్టిక్, మట్టి, సిరామిక్ ఏ రకాల తొట్టిలను తీసుకున్నా వాటి నుంచి తేమ సరిగా ఉండేందుకు హోల్స్ ఉండేలా చూసుకోండి.

### ఎండ తగిలేలా



మిరపచెట్లుకి ఎండ అవసరం. కాబట్టి, ఎక్కడైతే రోజు మొత్తంలో 6 నుంచి 8 గంటల పాటు ఎండ తగులుతుందో ఆ ప్లేస్‌ని చూసి అక్కడ చెట్లని పెంచండి. బాల్కనీలో ఎక్కువగా ఎండ తగులుతుంది. కాబట్టి, ఇక్కడ చెట్లని పెంచడం మంచిది. అదే విధంగా, చెట్లు సరిగా పెరగాలంటే వాటికి సపోర్ట్ అనేది చాలా అవసరం. ముఖ్యంగా, అవి కాయలు కాసేటప్పుడు కాబట్టి. చెట్లని పెంచేటప్పుడు ఏదైనా కట్టె లేదా చెట్లు పెంచే స్టాండ్ సపోర్ట్ ఉంచండి. దీంతో వాటి కొమ్మలు విరిగిపోకుండా సపోర్ట్‌గా ఉంటాయి.

### మంచి మట్టి



చెట్లు పెరగడానికి మంచి మట్టి అవసరమవుతుంది. ఇందులో పోషకాలు ఉండేలా చూసుకోండి. దీనికోసం మీరే ఇంట్లోనే కంపోస్ట్‌ని తయారు చేయొచ్చు. అదే విదంగా, పర్లైట్ కూడా చాలా బాగా పనిచేస్తుంది. దీనిని వాడడం వల్ల వేర్ల దగ్గర నీరు నిల్చిపోకుండా హెల్ప్ చేస్తుంది. దీంతో వేర్లు కుళ్లిపోకుండా ఉంటాయి.

### తగినంత నీరు



చెట్లకి నీరు పోయడం చాలా ముఖ్యం. తేమగా ఉండాలి. అంతేకానీ, మొత్తం నీటిలోనే ఉండాలని కాదు. నీరు రెగ్యులర్‌గా పోయండి. ముఖ్యంగా వేడిగా ఉన్నప్పుడు. కానీ, నీటిలో మొత్తం మునిగిపోకుండా చూసుకోండి. సరిగ్గా నీరు పెట్టడం అంటే ఎలా అంటే పైన ఉన్న మట్టిని ముట్టుకున్నప్పుడు పొడిగా ఉంటే నీరు పెట్టాలి.

### ఎరువులు



మిరపకాయలు మంచిగా పెరగాలంటే మంచి ఎరువులు కావాలి. 2 నుంచి 3 వారాలకి ఓ సారైనా ఎరువులు వేయండి. దీనికోసం ఆర్గానిక్ కంపోస్ట్ కూడా వేయొచ్చు. అలా అని ఎక్కువగా కూడా వేయకూడదు. దీని వల్ల నైట్రోజన్ పెరిగి చెట్లకి కొన్ని మిరపకాయలే కాస్తాయి. మిరప చెట్లకి ఎక్కువగా పురుగు, కీటకాలు వంటివి పడతాయి. వీటి మీద ఓ కన్నేసి ఉంచండి. మీరు అలాంటి ఏవైనా పురుగు, కీటకాల్ని చూసినా నీటిని స్ప్రే చేసి ఆర్గానిక్ మందులు వేయండి. నీమ్ ఆయిల్ వంటివి వేయడం వల్ల పురుగుల వంటివి పట్టవు.

### కోత

ఒక్కసారి చెట్లు పెరిగాక వాటిని సరైన టైమ్‌లో కోయాలి. దీనికోసం అవి ఏ రంగులో ఉంటాయో అంటే ఒక్కో రకానికి ఒక్కో రంగులో వస్తాయి. అలా వచ్చినప్పుడు వీటిని పదునైన కత్తెరతో కట్ చేయాలి. చెట్టుకి కాస్త కొమ్మ ఉంచి ఆ తర్వాత వాటిని కట్ చేయండి. అదే విధంగా, అప్పుడప్పుడు చెట్లని కత్తిరించడం కూడా చాలా ముఖ్యం. ఎండిపోయిన ఆకులు, పసుపు రంగులోకి మారిన ఆకుల్ని మనం తీసివేస్తే చెట్లు గుబురుగా చక్కగా పెరుగుతాయి. ఎక్కడైనా ఆకులు పసుపు రంగులోకి మారినవి ఉంటే వాటిని తీసేయడం మంచిది.